ఆది నాటక మందిరం. కుర్చీల నిండా జనం కూచుని వున్నారు. అందరూ గలగలా మాట్లాడుతున్నారు. కొందరు విసుగ్గా వున్నారు. ఇంకా కొందరు అటూ ఇటూ తిరుగుతున్నారు. రంగస్థలం మీద "ముందు తెర" (ఫ్రంట్ డ్రాప్) వేసి వుంది. తెరకు ముందున్న స్థలంలో అటూ ఇటూగా రెండు మూడు మైకులు నించుని వున్నాయి. పైన లైట్లు వెలుగు తున్నాయి. తెరకు పైన ఒక 'బానర్' కనిపిస్తోంది. దాని మీద "శ్రీ తిలోత్తమా నటీనట సంఘం: నాలుగవ వార్షికోత్సవం" అని రాసి వుంది.



విషయం ఏమిటంటే, ప్రారంభం కావలసి వున్న నాటిక "అంతరాయానికి చింతిస్తున్నాం" ప్రారంభంకాక, బాగా ఆలస్యం కావడంతో ప్రేక్షకులు నిరుత్సాహంగానూ, విరాగ్గానూ వున్నారు. అది, అలా అలా గోలగా మారింది. గోలలో ఈలలు వినిపించాయి. ప్రేక్షకులు లయబద్ధంగా 'టాప్ టాప్'మని చప్పట్లు కొట్టారు. ముందు వరసలో కూచుని వున్న పెద్దల్లో ఇద్దరు ముగ్గురు వెనక్కి తిరిగి, చేతులతో "నిదానించండి, నిశ్శబ్దం" అన్నట్టు వారించారు. దాంతో ప్రేక్షకులు మరీ క్రెరెక్కిపోయి, గోలని గగ్గోలుగా రెట్టించారు. అలా గోల అధికం అవుతూ వుండగా, ముందు తెర పక్క నుంచి, ఆ సంఘం కార్యదర్శి మైకు ముందుకి వచ్చి నించుని, నమస్కరించి, ఏదో మాట్లాడాడు ఏమీ వినిపించలేదు. ప్రేక్షకులు "మైక్ మైక్" అనీ, "సౌండ్ సౌండ్" అని గోల చేశారు. మైకు 'కనెక్ట్' అయి, 'గీం' అని పెద్ద శబ్దంతో అరవసాగింది. ఆ 'గీం' 'ఘీం' అయింది. కార్యదర్శి మైకు వాళ్ళ వేపు చూసి, సైగ చేశాడు. నెమ్మదిగా ఆ శబ్దం తగ్గింది. కార్యదర్శి మైకులోకి 'ఉఫ్ ఉఫ్' అని ఊదాడు. ఆ ఊదుడు వినిపించగా, ప్రేక్షకులు శబ్దం వినిపించినందుకు 'ఆ' అనీ, "ఓ" అని ఆనందంగా కేకలు వేశారు.

కార్య: ప్రేక్షక మహాశయులకు నమస్కారం. ఇంతవరకూ ఓపికపట్టి కూర్చున్న మీ అందర్నీ మన్నించవలసిందిగా కోరుతున్నాను. ఈ నాటి మా "శ్రీ తిలోత్తమానటీనట సంఘం" వార్షికోత్సవం మహాసభకు విచ్చేసిన మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ (ఉపకార్యదర్శి పక్క నుంచి దండ తీసుకుని వచ్చి, కార్యదర్శికి వెయ్యబోతాడు) ఆ దండ నాక్కాదయ్యా- అధ్యక్షుల వారికి. లోపల పెట్టు. (ఉప కార్యదర్శి వెళ్ళిపోయాడు. ఆ మాట స్పీకర్‌లో వినిపించడంతో ప్రేక్షకుల్లో కలకలం రేగింది.) క్షమించాలి. మీ అందరికీ శుభాకాంక్షలు తెల్పుతున్నాను. ఈ వార్షికోత్సవ సందర్భంగా మేము ప్రదర్శించబోతున్న "అంతరాయానికి చింతిస్తున్నాం" (మైకు

# అంతరాయానికి చింతిస్తున్నాం

(నాటిక)

-రావి కొండలరావు

'గీం' అని గోల చేసింది. కార్యదర్శి 'మైక్' అని అరిచాడు. (ప్రేక్షకులు గోల చేశారు. మైకు సర్దుకుంది.) ఈ నాటి మా కొత్త హాస్యభరిత నాటకం ''అంతరాయానికి చింతిస్తున్నాం'' చూసి ఆనందించడానికి విచ్చేసినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అయితే, కొత్త నాటక ప్రదర్శనం గనక, ప్రారంభోత్సవం చెయ్యడం ఆనవాయితీ గనక, మన పట్టణ పుర ప్రముఖులు, రాజకీయ దురంధర ప్రజ్ఞావంతులు, వదాన్యులు, దాత, నాటక కళాభిమాని అయిన శ్రీ కూరగాయల కామేశ్వర ప్రసాదరావు గారిని ఆహ్వానించాము. వారూ, సహృదయంతో అంగీకరించారు. అయితే వారికి గల పని ఒత్తిడిలో ఇంతవరకూ రాలేకపోయారు. వారు వస్తున్నారని ఇప్పుడే సమాచారం అందింది. కాబట్టి- నా మనవి ఏమిటంటే, ఎలాగూ అరగంటపాటు మీరంతా నిరీక్షించారు గనక-

ప్రేక్షకుల్లో ఒకరు: అరంగంట కాదు- గంట! గంట!

కార్య: క్షమించాలి. గంటసేపుగా మిమ్మల్నందర్నీ ఇలా కూచో బెట్టినందుకు క్షమించగోరుతున్నాను. నాటక కళ మీదా, మా సంఘం మీదా అభిమానం వుంచి, కాస్సేపు ఓపిక పడితే, అధ్యక్షుల వారు రాగానే సభా కార్యక్రమం ఆరంభిస్తాము. నటీనటులందరూ కూడా మేకప్‌లు వేసుకుని, దుస్తులు ధరించి సిద్ధంగానే వున్నారని మనవి చేస్తున్నాను.

ప్రేక్షకుల్లో ఒకరు లేచి: అలా అయితే, నాటకమే ముందు ప్రదర్శించి, తర్వాత అధ్యక్షోపన్యాసం చేయించండి.

కార్య: క్షమించాలి. అది మన సంప్రదాయం కాదు. ఇబ్బందులు ఎవరికైనా వస్తాయి. కొద్దిక్షణాలు ఓపిక పట్టండి. మరీ మీకు విసుగా వుంటే- ఈలోగా మా సంఘం మిత్రుడు ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు శ్రీ విద్దూగారు మిమ్మల్ని మిమిక్రీతో వినోదింప చేస్తారు. శ్రీ విద్దూగార్ని రావలసిందిగా కోరుతున్నాను. (అటూ ఇటూ చూశాడు) విద్దూగార్ని రావలసిందిగా కోరుతున్నాను. (సైడ్ వింగ్‌లోకి చూస్తూ) విద్దూ ఎక్కడ? ఎక్కడయ్యా విద్దూ?... శ్రీ విద్దూ గార్ని ఆహ్వానిస్తున్నాను. శ్రీ విద్దూగారు! (ప్రేక్షకుల్లో చాలా మంది ''విద్దూగారూ'' విద్దూగారూ అని కేకలు వేశారు.) బహుశా, శ్రీ విద్దూ బయటకి వెళ్ళి వుంటారు. వారు రాగానే కార్యక్రమం ఆరంభిస్తారు.

ఒక గొంతు: ఈ లోగా మీరు డాన్స్ చెయ్యండి.

(నవ్వులు వినిపించాయి)

కార్య: క్షమించాలి. శ్రీ విద్దూగారు వచ్చేలోపల, మా సంఘం సభ్యుడు, ప్రముఖ గాయకుడు శ్రీ కృష్ణకుమార్‌గారిని

(సైడ్ వింగ్ లోంచి, ఉపకార్యదర్శి వచ్చి ''కృష్ణకుమార్ కాదు- విష్ణుకుమార్'' అని అందించాడు) క్షమించాలి. శ్రీ విష్ణుకుమార్ గార్ని నాలుగు పాటలు పాడవలసిందిగా కోరుతున్నాను. శ్రీ విష్ణుకుమార్‌గారూ (అని సైడ్ వింగ్‌లోకి చూశాడు. ఉపకార్యదర్శి వచ్చాడు.

ఉప: విష్ణుకుమార్ మేకప్‌లో వున్నాడు. సగం వేషం వేసుకున్నాడు.

కార్య: పర్వాలేదు రమ్మనండి. నాలుగు పాటలు పాడి వెళ్లిపోవచ్చు. తొందరగా రమ్మనండి. (ఉ.కా.వెళ్లాడు) క్షమించాలి. శ్రీ కృష్ణకుమార్‌గారు-

ఒక ప్రేక్షకుడు: విష్ణుకుమార్- విష్ణుకుమార్...

కార్య: క్షమించాలి. విష్ణుకుమార్‌గారు ఈ నాటకంలో నటిస్తున్నందువల్ల మేకప్ వేసుకుంటున్నారు.



దీపావళి శుభాకాంక్షలతో

**BIGGEST**
**TEXTILE SHOW ROOM**
**in**
**KHAMMAM DISTRICT**



**mamata Top**
**READY MADE SHOW ROOM**

**మమత జెంట్స్ షోరూం**
**మనోరంజన్**
లేడీస్ షోరూం

*MANAGEMENT*
KUNCHA KARRA RAMESH,
NAGESH,
SATEESH,

**KBR COMPLEX**
KAMAN BAZAR
KHAMMAM - 507 001
☎ : 8126, 8643

వారిని అలాగే వచ్చి, పాడమని కోరినందువల్ల-(సైడ్ ఎంట్రీలోంచి విష్ణుకుమార్ వచ్చాడు. ముఖానికి దట్టంగా రంగుంది. ఒక కనుబొమ మాత్రం నల్లగా పూసి వుంది. సగం పెట్టబడిన విగ్గుతోనూ లుంగీ, బనీనుతోనూ వున్నాడు.

రెండో మైకు దగ్గరకి వెళ్లి నమస్కరించాడు. (ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.)

విష్ణు: ప్రేక్షకులు క్షమించాలి. ఇలాంటి సగం అవతారంతో (మైకులో వినిపించలేదు. ప్రేక్షకులు "మైక్" అని అరిచారు.)

కార్య: మైక్... మైక్... ఆ మైక్‌కి కనెక్షన్ ఇవ్వండి! (ఒక్కసారి మైకుచెవులు బద్దలయేలాగా" కుంయో మంది)

విష్ణు: (మైకు ముందు చిటికె వేశాడు) ప్రేక్షక మహాశయులు క్షమించాలి- సగం పాత్రధారణలో ఇలా వచ్చినందుకు (మైకులో వినిపించక, ప్రేక్షకులు మళ్లీ గోల పెట్టారు)

కార్య: (చిరాగ్గా) మైకు సంగతి చూడండి! కృష్ణ కుమార్‌గారూ, ఇలా ఈ మైక్ దగ్గరకు రండి.

విష్ణు: విష్ణుకుమార్(అంటూ, కార్యదర్శి నిలబడి వున్నమైకు దగ్గరకొచ్చాడు. కార్యదర్శి పక్కనే నించున్నాడు.) ప్రేక్షక మహాశయులు(గొంతుసవరించుకున్నాడు.) క్షమించాలి. పాత్ర ధారణ చేసుకుంటూ, మధ్యలో ఇలా రావలసి వచ్చినందుకు మన్నిస్తారని ఆశిస్తున్నాను. (ఉపకార్యదర్శి దండతో రాగా, కార్యదర్శి 'వద్దు' అన్నట్టుగా సైగ చేసి పంపేశాడు) ఇవాళ గొంతు సవరించుకుని అంత బాగా వున్నట్టు లేదని భావిస్తున్నాను. నాటకం ఆరంభం కాలేదని, మా ఆర్కెస్ట్రావారు ఇంకా రెడీ కాలేదు. అయినా, మామూలు కంఠంతోనే, ముందుగా రెండు పాటలు పాడి మిమ్మల్ని అలరిస్తాను. (గొంతు గట్టిగా సవరించుకున్నాడు) తెలుగు పాటకి ఆద్యుడు శ్రీ ఘంటసాల గారని నా విశ్వాసం. ఆయన ఎన్నో పాటలు పాడారు. ఎందరినో వికాసవంతుల్ని చేశారు. లలిత సంగీతం ఆయన కృషి వల్లనే విరాజిల్లిందని నా విశ్వాసం. ముందుగా వారికి నా జోహార్లు తెలియజేసుకుంటూ పాటలు ప్రారంభిస్తాను. (గొంతు సవరించుకున్నాడు) ఇంకొక్క విషయం. సినిమా పాటల్ని ఎంతో జనరంజకం చెయ్యడానికి ఎందరో సినిమా సంగీత దర్శకులు కృషి చేశారు. వారికృషివల్లనే సినిమా సంగీతం ఇవాళ అందరి నోళ్లలోనూ వినిపిస్తోంది. ఆనాడు శ్రీ నాగయ్య, శ్రీ త్యాగయ్య, రఫీ మహమ్మద్, శ్రీ పోతన,... ఆ... అన్నమాచార్య... ((ప్రేక్షకుల్లోంచి కేకలు,"పాడాలి... పాడాలి") క్షమించాలి. నాకు పాట పాడే ముందు పెద్దల్ని స్మరించుకోడం అలవాటు గనక, వారి పేర్లన్నీ చెప్పిగాని, పాట పాడలేను. మన్నించాలి. ((ప్రేక్షకుల్లోంచి మళ్లా కేకలు! "తొందరగా పాడాలి... తొందరగా పాడాలి")

కార్య: కృష్ణ కుమార్ గారూ!

విష్ణు: నా పేరు విష్ణుకుమారండీ.

కార్య: ఫర్వాలేదు ఈ పూటకి పాడేయండి. మీ పాట కోసం అంతా నిరీక్షిస్తున్నారు గనక, ఇవాల్టికి పెద్దల్ని స్మరించుకోవడం మానేయండి.

విష్ణు: అబ్బే- అది కుదర దండీ. వాళ్ల పేర్లు తలుచుకోకుండా నేను పాడలేను. నా పాట ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేదు! ఇంకో నలుగుర్ని మాత్రమే తలుచుకుని పాట మొదలెడతాను. (ఆలోచిస్తూ తలగోక్కున్నాడు. సగం మాత్రమే పెట్టబడి వున్న విగ్గు ఊడిపోయి, చేతిలోకి వచ్చేసింది. తీసేసి దులిపి,చేతిలో పెట్టుకుని, తలబాగా గోక్కున్నాడు. (ప్రేక్షకులు నవ్వుతున్నారు.) కర్ణాటక సంగీతంలో-

ఉప కార్యదర్శి: (వచ్చి) మేకప్ మాన్ పనిలేకుండా కూచున్నాట్ట. ఈయన పాట మాట దేవుడెరుగు, తొందరగా రమ్మంటున్నాడీయన్ని.

కార్య: వస్తారు వస్తారు. ఈలోగా ఇంకెవరికయినా వేస్తూ వుండమనండి.

ఉప: అంతా అయిపోయారట. ఈయనకి వేసేస్తే, ఆయన ఇంటికి పోవచ్చుట. ఆయన భార్య ఊళ్ళో లేదుట. పిల్లలు.

కార్య: (చిరాగ్గా) కాస్త ఆగమనండి. మీరు పాడండి కృష్ణ కుమార్ గారూ!(ఉప కార్యదర్శి వెళ్లాడు)

విష్ణు: విష్ణుకుమార్(గొంతు సవరించుకుని) కర్ణాటక సంగీతంలో ఎందరో ప్రముఖులున్నారు. నారదుడు, తుంబురుల కాలం నాటి నుంచి, ఎందరో సంగీత కళాకారులు నాదాన్ని, స్వరరాగ మాలికల్ని... ఆ... ఆ కాశమార్గంలో సంగీతాన్ని పలికిస్తూ నాటి నుంచి నేటి వరకూ శ్రీ ఘంటసాల శ్రీ రఫీ మహమ్మద్...

కార్య: ఆ పేర్లు చెప్పేశారు. పాట ఆరంభించండి.

విష్ణు: క్షమించాలి. సగం మేకప్‌లో వుండడంతో (గొంతు సవరింపు) కొంత ఏదో ఇదిగా, ఇది ఇదిగా వుంది నాలో. ఏమైనా నా పాట కోసం మీరంతా నిరీక్షిస్తున్నారు గనక పాట ఆరంభిస్తాను(గొంతు సవరింపు) శ్రీ ఘంటసాల గారికి హృదయ పూర్వకమైన జోహార్లు అర్పిస్తూ, వారు పాడిన దేవదాసు చిత్రంలోని పాటతో ఆరంభిస్తున్నాను. (ప్రేక్షకులు చప్పట్లు చరిచారు.) దేవదాసు శరత్ బాబు రాసిన నవల. ఆ నవలలో దేవదాసు పాత్ర గొప్పపాత్ర. అతను సావిత్రి అనే బెంగాలీ అమ్మాయిని ప్రేమించి....

కార్య: పార్వతి... పార్వతి!

విష్ణు: క్షమించాలి. పార్వతిని ప్రేమించి, ప్రేమ విఫలంకాగా మద్యపానానికి దాసుడై (ప్రేక్షకుల్లో కేకలు: పాట- పాట...) పాడుతున్నాను. (గొంతు సవరింపు) తప్పతాగి వున్న దేవదాసు ఒక అర్థరాత్రి వేళ, దీప స్తంభం కింద కూచుని కుక్కని పట్టుకుని 'జగమేమాయ' అని పాడతాడు. ఆ పాటని మీకు సమర్పిస్తున్నాను. (గొంతు సవరింపు) జగమే- మాయా(అని పాట ఎత్తుకున్నాడు. 'మే' అన్న చోట గొంతులో అపస్వరం భయంకరంగా వినిపించింది. ప్రేక్షకుల్లో కలకలం.) క్షమించాలి. (గొంతు సవరింపు పాట ఆరంభం) జగమేమాయ బ్రతుకే మాయా- వేదాలలో... వేదాలలో... వేదాలలో... (అని పాడి తడుముకుని, మాట అందక ఆగిపోయాడు) కార్యదర్శిగారూ! నా పాటల పుస్తకం లోపల వుంది. తెచ్చి పెడతారూ! పుస్తకం చూస్తేనేగాని, పాటలు పాడలేను.

కార్య: (సైడ్ ఎంట్రీలోకి చూస్తూ) ఇదిగో చూడండీ, జాయింట్ సెక్రటరీ గారూ (ఉపకార్యదర్శి వచ్చాడు) ఈయన పాటల పుస్తకం- అక్కడుందిట- తెచ్చి పెట్టండి.

విష్ణు: నా చొక్కా జేబులో వుంటుందండీ(ఉప కార్యదర్శి వెళ్లాడు)

ఒక ప్రేక్షకుడు: (లేచి ఈలోగా మీకు బాగా కంఠతా వచ్చిన పద్యంగాని, పాటగాని పాడండి.)

విష్ణు: మంచి సలహా! తప్పక పాడతాను. నేను పౌరాణిక నాటకాల్లో కృష్ణ పాత్ర కూడా ధరిస్తూ వుంటాను గనక, పాండవోద్యోగ విజయాల్లోని పద్యం చదువుతాను. (గొంతు సవరింపు) బావా... (రాగసరసన) బావా ఎప్పటి మంచి రాక ఇటకూ- (గొంతు జీరబోయింది) క్షమించాలి... పద్యం కుదరడంలేదు. ఎందుచేతో చెప్పమంటారా-

నా గొంతుని 'జగమే మాయ' పాటకి అనుగుణంగా సెట్ చేసేసుకొన్నాను. అందుచేత, పద్యం పలకడం కష్టంగా వుంది. పుస్తకం రాగానే జగమే మాయతో పాటే ఆరంభిస్తాను.


కార్య: (ఆత్రుతగా, చిరాగ్గా సైడ్ ఎంట్రీలోకి చూస్తూ) పుస్తకం పాటల పుస్తకం!

ఉప: ఎక్కడా కనిపించలేదండీ (అంటూ వచ్చాడు)

విష్ణు: చొక్కా జేబులోవుంటుందండీ.

ఉప: ఆ చొక్కాకి జేబే లేదండీ.

విష్ణు: ఎవరి చొక్కా చూశారో! నా చొక్కా చూడండి. నీలం రంగు, నిలువు గళ్ల



# అక్షర తపస్సు

ఒకడు ఏకాంతంలో కూర్చొని విషాద సారంగి గీతాన్ని పాడుతుంటాడు.
వెన్నెల వర్షంలో తడుస్తూ, విరహ సముద్రంపై నడుస్తూ,
చిరుగాలి గుండె అలలలో జీరబోయిన గానం ఆలపిస్తాడు వేరొకడు.
మరొకడు చిక్కటి చీకట్లో వేకువ సంగీతాన్ని
భుజాలమీద మోసుకొస్తాడు.
మట్టిలో మట్టై, భూమి తల్లి అగ్ని గీతాలతో,
సమూహ సహస్ర స్వరాలతో సంధించిన బాణమై దూసుకుపోతాడు ఇంకొకడు
ఎవడి పాట ఉషః తారగా వెలుగుతుందో
అక్కడ నా గీతం పునీతమౌతుంది
అప్పుడు నా అక్షర తపస్సు ఫలిస్తుంది
ఏ గీతం మనిషి బ్రతుకు బరువును
గుండె నిండా మెరుపులా మేఘమై,
నలుదిక్కుల వర్షిస్తుందో;
ఆ వేళ నా అక్షరం బ్రతుకు సార్థకమౌతుంది

– సుచిత్ర

చొక్కా- కాలరు చిన్నది, జేబు పెద్దదీ. ఆ జేబులో వుంటుంది. (ఉప కార్యదర్శి వెళ్లాడు).

ఒక ప్రేక్షకుడు: (లేచి మీ పాట నేను అందిస్తాను. పాడండి. 'జగమే మా యా, బ్రతుకే మాయా, వేదాలలో సారమింతేనయా'

విష్ణు: థాంక్స్‌సర్. కాని, అంతవరకే పాడి, ఆగిపోతే బాగుండదు. కాబట్టి పుస్తకం రానీండి.

ప్రేక్ష: ఎందుకూ- మొత్తం నేనే ప్రాంప్టింగ్ చేస్తాను. అక్కడికిరమ్మంటారా?

కార్య: వద్దులెండి. మీరు అక్కడే కూచోండి.

విష్ణు: (గొంతు సవరించుకుని) ఇంకా దొరకలేదు కాబోలు నా పుస్తకం.


ప్రేక్షకుల్లో ఒకరు: మీరే వెళ్లండి!


విష్ణు: అవును. అదీ మంచి సలహాయే. నేనే వెళ్తాను (వెళ్ల బోతూ వుండగా, ఉపకార్యదర్శి పుస్తకం తెచ్చి ఇచ్చాడు. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. పుస్తకం తెరిచి చదువుతూ) ఇవాళ హోటల్లో వేడిగా పలావ్ తిన్నాను. బావుంది. బిల్లు కూడా బావుంది. నా దగ్గర అంత డబ్బు లేదు. ఏం చెయ్యాలో తోచక... (చదవడం ఆపి) అరె! ఇది ఎవరిదో డైరీలా వుంది. నా పాటల పుస్తకం కాదు.

కార్య: (ఆ పుస్తకం లాక్కుని, ఉపకార్యదర్శికి ఇస్తూ) వీరి పుస్తకం తీసుకు రండీ- (ఉపకార్యదర్శి వెళ్లాడు) పోనీ, ఆ మొదటి ముక్కే పాడండి కృష్ణకుమార్ గారూ!

విష్ణు: నా పేరు విష్ణుకుమార్ అని జగద్విదితం. మీరెందుకు తప్పుగా పలుకుతున్నారో అర్థం కావడంలేదు. ఐనా, విష్ణు అన్నా కృష్ణ అన్నాఒకరే గనక, పర్వాలేదు సర్దుకుంటాను. (గొంతు సవరించుకుని, పక్కకి చూస్తూ) నా పుస్తకం దొరక లేదనుకుంటాను!


కార్య: నేను చూస్తానుండండి(వెళ్లాడు)






అశోక్ స్టవ్‌లు
ఐ ఎస్ ఐ మార్కుతో
దొరుకుతున్నాయి.

* 30% ఇంధనం ఆదా చేస్తుంది.
* మామూలుగా వాడే స్టవ్‌ల కన్నా 20% తొందరగా వండుతుంది.
* రెండు మోడల్స్‌లో దొరుకుతుంది.
* ఎంచుకోడానికి రంగులు, క్రోమ్ లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాడీ.
* స్టెయిన్‌లెస్ స్టీల్ బాడీ కొత్తగా రూపొందించిన సేలం మేగ్నెటిక్ స్టీల్‌తో తయారైనది. మేగ్నెటిక్ అయినప్పటికీ తుప్పు పట్టదు.
* స్టెయిన్‌లెస్ స్టీల్ మార్క్ బాడీ మీదనే ఉబ్బెత్తుగా ముద్రించబడి వుంటుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ స్టవ్ కొనేటప్పుడు దీన్ని చూసి కొనండి.



APEX/8932-TEL

మార్కెట్ చేస్తున్నవారు: మీరా ఉద్యోగ్

మావ్‌డీ ప్లాట్, రాజ్‌కోట్-360 004. ఫోన్: 88055/88553 టెలిగ్రాం: 'ASHOK STOVE'

**అశోక్ స్టవ్ — గ్యాస్‌తో సమానమైనది.**

మా పంపిణీదార్లు మహావీర్ ఏజన్సీస్

4-1-938, తిలక్ రోడ్, సూర్య సినిమా ఎదురుగా, హైదరాబాద్-500 001.

టెలిగ్రాం: SOLEAGENT' ఫోన్ : 235856. ఇంటి ఫోను : 237876.



విష్ణు: (గొంతు సవరించి) పర్వాలేదులెండి- మిమ్మల్ని ఇబ్బందుల్లో కూచోపెట్టడం ఇష్టంలేదు. పాడేస్తాను లెండి (జగమేమాయా- అని పాట మొదలు పెట్టాడు. అపస్వరాలతో, పాట బీభత్సంగా వుండడంతో ప్రేక్షకులు చప్పట్లు చరుస్తూ గోల ఆరంభించారు. ''వద్దూ- పాట వద్దూ- ఆపు'' అని కొందరు అరిచారు.) క్షమించాలి. ఇవాళ నా కంఠం ఎందుకు ఇలా ఎదురు తిరిగిందో అర్థమైంది. పూర్వీక గాయకుల్ని శ్రద్ధగా నన్ను తలచుకోనివ్వలేదు మీరు. అంచేత విరమిస్తున్నాను. ఇప్పుడు గొంతు పాడుచేసుకుంటే నాటకంలో సరిగా నటించలేను. కాని, మీరు ఎంత ఆలస్యమైనా నాటకం చివరి వరకూ వుండి, అంతంలో వచ్చే నా క్లైమాక్స్ స్పీచ్‌ని విని, మరీ వెళ్లగోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చి, నన్ను ప్రోత్సహించినందుకు... (గొంతు సవరింపు... ప్రేక్షకుల్లో గోల చప్పట్లు) సెలవు (వెళ్లాడు).

కార్య: (హడావుడిగా వచ్చి) ప్రేక్షకులు క్షమించాలి. కృష్ణ-సారీ, విష్ణుకుమార్ గారి కంఠం సరిగా లేకపోవడంతో అందర్నీ ఇబ్బందుల్లో పెట్టవలసి వచ్చింది. ఎలాగూ సభ ఆరంభం కావాలిగనక (అటూ ఇటూ చూసి, మొదటి వరసలోకి చూస్తూ) అధ్యక్షుల వారు, వచ్చేశారా?

ఒకరు: రాలేదండి.

ప్రేక్షకుడు: రారు! రారు! నాటకం ఆరంభించండి.

కార్య: క్షమించాలి. పెద్దవారు. వారికి మాట ఇచ్చేశాం. వారూ మాకు మాట ఇచ్చారు.



మాటా మాటా ఇచ్చుకున్నాం గనక, తప్పితే(నవ్వుతూ) మాటా మాటా అనుకోవలసి వస్తుంది. వచ్చేస్తారు. ఎంతసేపు... ఈ లోగా-

ఒక ప్రేక్షకుడు: మీరే ఒక పాట పాడండి!

కార్య: నాకొస్తే ఇంత ఆలస్యం చేస్తామా? పోనీ, మీ ప్రేక్షకుల్లో ఎవరైనా మంచిగాయకులుంటే, దయచేసి ఇక్కడికి వచ్చి- (అనగానే ప్రేక్షకుల్లో అక్కడా అక్కడా పది మంది నించున్నారు) అబ్బే ఇంత మందయితే చాలా కష్టం. టైమ్ పడుతుంది.

ఒక ప్రేక్షకుడు: (లేచి) వీళ్ళందరి చేతా ఒక్కో పాటా పాడించి, పోటీ పెట్టండి. గెల్చిన వాళ్ల చేత బోలెడు పాడించండి.

కార్య: (ప్రేక్షకుల్లో నవ్వులు వినిపించాయి) క్షమించాలి. అన్నట్టు నిద్దూగా రొచ్చినట్టున్నారు. నిద్దూగారూ! (సైడ్ ఎంట్రీలోంచి ఒకాయన చేతిలో ఫైలుతో వచ్చి కార్యదర్శితో ఏదో గుసగుసలాడాడు) అబ్బే- బావుండదండీ.

అతను: బాగుండక పోతే ఆపేస్తాను. అవకాశంఇవ్వండి.

కార్య: ప్రేక్షకులు అంగీకరించరండీ.

ఒకరు: (లేచి) ఏమిటది? మాకు చెప్పండి- మాకు తెలియాలి.

కార్య: ఏం లేదు. వీరు రసజ్ఞశ్రీగారు. మీలో కొంత మందికి తెలిసి వుండొచ్చు. ఔత్సాహిక గేయరచయిత. ఇటీవల వారు కొన్ని గేయాలు రాశారు. అవి చదివి వినిపిస్తాం అంటున్నారు.

(గేయరచయిత నవ్వుతూ, నమస్కరిస్తూ మైకు దగ్గరకు వచ్చాడు. ప్రేక్షకులు 'వద్దు', 'వద్దు' 'సుత్తి' 'శిక్ష' అని గోల చేశారు.)

కార్య: చూశారా! వారికి ఇష్టం లేదు. క్షమించండి. వచ్చే నెలలో మనం సాహితీ

కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటున్నాంగా! అందులో చదువుదురుగాని!

అంతరాయానికి చింతిస్తున్నాం

అతను: పోనీ, ఒక్కటే - మచ్చుకి ఒక్క గేయం.

(ప్రేక్షకుల గోల— 'వద్దూ' 'వద్దూ' అని)

కార్య: అన్నట్టు శ్రీ విద్దూగారొచ్చారు - విద్దూగారూ - ఇలా దయచెయ్యండి! (గేటు దగ్గర నించున్న విద్దూ గబగబా స్టేజి ఎక్కాడు. గేయ రచయిత వెళ్ళిపోయాడు.) శ్రీ విద్దూగారు మిమిక్రీ ఆర్టిస్టు. మా సంఘానికి మంచి మిత్రులు. ఎప్పుడు ఎలాంటి అంతరాయం కలిగినా, నేనున్నానని ముందుకొచ్చి, చింతించకండని భుజం తట్టి వినోదం అందించే విద్యుత్ శేఖరులు... వారిని మిమిక్రీ చేసి మిమ్మల్ని ఆనందపరచవలసిందిగా కోరుతున్నాను. ఈలోగా అధ్యక్షుల వారొచ్చేస్తారు.

(విద్దు మైకు దగ్గర కొచ్చాడు. ఉప కార్యదర్శి దండతో వచ్చాడు.)

కార్య: దండ వీరిక్కాదండీ - ఉంచండి. పదండి (ఇద్దరూ వెళ్ళారు)

మిమిక్రీ: పర్వాలేదు - దండ వెయ్యకపోయినా మిమిక్రీ చెయ్యగలను. అది నేను అవమానంగా భావించడం లేదు. ప్రేక్షకులందరికీ నమస్కారం. మిమిక్రీ అనేది ఒక మహత్తరమైన కళ. ఇందులోనే వెంట్రిలాక్విజమనీ, కారికేచర్ అనీ వున్నాయి. ఎవరైనా ఎంత అద్భుతంగానైనా పాత్రధారణ చెయ్యొచ్చుగాని, మిమిక్రీ చెయ్యలేరు. నటన అందరికీ సాధ్యం. మిమిక్రీ కొందరికే సాధ్యం... మిమిక్రీ అనగా - ఒక జంతువుని అనుకరించడం, ఒక పక్షి కూతని అనుకరించడం, రైలు వెళ్ళే చప్పుళ్ళు...

ప్రేక్షకులు: ఉపన్యాసం వద్దు! మిమిక్రీ చెయ్యండి!

మిమి: అలాగే!... అసలు మిమిక్రీ కళ అంటే ఏమిటో చెప్పాలని ఆరంభించాను. అవసరం లేదనుకుంటే మిమిక్రీతోనే ఆరంభిస్తాను. రెండు కుక్కలు పోట్లాడుకున్నప్పుడు ఇలా వుంటుంది. (భౌభౌమని కుక్కలాగా అరిచి, పిల్లి కూతలు కూశాడు. ప్రేక్షకులు గోల చేశారు - అలాగే అరుస్తూ) క్షమించాలి. కుక్కల అరుపులు అరవాలనుకుంటే పిల్లి కూతలు వస్తున్నాయి. అంచేత మాటలు రాని జంతువుల్ని అనుకరించను. రైలు వెడుతున్నప్పుడు ఆ చప్పుడు ఎలా వుంటుందో మనవి చేస్తాను. (రైలు కూత కూసి, గుఫ్ గుఫ్ మని - గాడిదలాగా ఓండ్ర పెట్టాడు. ప్రేక్షకులు గోల.) క్షమించాలి. నేనెప్పుడు మిమిక్రీ చేసినా, నా రెండో ఐటమ్ గాడిదని అనుకరించడం. అంచేత ఆటోమేటిగ్గా ఆ అరుపు వచ్చేసింది. రెండు రైళ్ళు ఢీకొన్నప్పుడు ఆ భయంకర శబ్దం ఇలా వుంటుంది. (గుఫ్ గుఫ్ మని, ఏవో శబ్దాలు చేశాడు. ప్రేక్షకులు నవ్వారు.) క్షమించాలి. ఒక భర్త గారు క్లబ్బులో పేకాడి అర్ధరాత్రి ఇంటికొచ్చాడు. భార్య నిద్రపోతోంది. అతను నెమ్మదిగా తలుపు తెరిచాడు. ఆ తలుపు శబ్దం ఇలా వుంటుంది. (క్రిరుమని, ఏదో అన్నాడు. ప్రేక్షకులు నవ్వు.)

ఒకరు: సినిమా యాక్టర్స్‌ని అనుకరించండి - సినిమా యాక్టర్స్‌ని!

మిమి: అవి చాలా మంది చేస్తారుగనక, నేను తలుపు శబ్దాలు, పళ్ళెం పడిన చప్పుడు, పిల్లవాడు ఏడుస్తుంటే తల్లి ఊపే ఊయల శబ్దం, చెట్టు మీద నుంచి ఒక పువ్వు నేల రాలితే వచ్చే చిరు సవ్వడి - ఇలాంటివి ప్రాక్టీసు చేశాను. ఇవి ఎవరూ చెయ్యలేనివి. మీరు వద్దనుకుంటే సినిమా యాక్టర్లని అనుకరిస్తాను. అదేం పెద్ద కష్టం కాదు. "శారదా! ఇంత రాత్రి వేళ ఇంటి గుమ్మం తొక్కి ఈ గుమ్మానికే అప్రతిష్ఠ తెచ్చావు. నీ ముఖం చూపించకు - వెళ్ళు" అన్న ఒకే ఒక డైలాగుని, ఎన్.టి.ఆర్. ఎలా చెప్తారు - అక్కినేని ఎలా అంటారు - గుమ్మడి, కమలహాసన్, నాగార్జున, మొదలైనవారు ఎలా అంటారు అన్నది ముందుగా చెప్పి, అదే డైలాగుని ఆంగ్ల నటులైనటువంటి చార్లెటన్ హెస్టన్‌గారు, హంఫ్రీ బొగార్టు గారు, మార్లిన్ మన్రో గారు, చార్లీ చాప్లిన్ గారూ చెబితే ఎలా చెప్తారో కూడా చెప్తాను. (గొంతు సవరించుకుని, ఆరంభించబోతూ వుండగా కార్యదర్శి వచ్చాడు.)

కార్య: ఒక్క నిమిషం! ప్రేక్షకులు క్షమించాలి. అధ్యక్షులవారు పని తొందరలో వుండి, ఈనాటి కార్యక్రమం గురించే మరిచిపోయారట. ఇంత ఆలస్యమైపోయింది గనక, ఇప్పుడు రావడం మర్యాదగా వుండదని కూడా అన్నారట. (ప్రేక్షకులు చప్పట్లు) అయినా సంప్రదాయం ప్రకారం వార్షికోత్సవం జరపాలి గనక, మా సంఘం అభిమాని, ప్రముఖ వక్త, సంఘ సేవకులు, గంభీరోపన్యాసక బిరుదాంకితులూ అయిన శ్రీ ధారావాహికం రామనాధరావు గారిని వేదికపైకి పిల్చేసి రెండు మాటలు మాట్లాడి, ఆరంభోపన్యాసం చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

మిమి: మరి మిమిక్రీ?

కార్య: టైము లేదండీ - చూస్తున్నారుగా.

మిమి: ఈ ఒక్క ఐటమూ చేసేస్తాను. సినిమా యాక్టర్లు! ప్రేక్షకుల కోరిక. ఎంత సేపో పట్టదు.

కార్య: వద్దులెండి - సారీ.


మిమి: పోనీ. ఆంగ్ల నటులని వదిలేస్తాలెండి.

(ఈపాటికే రామనాధరావు స్టేజి మీదికి వచ్చేసి, మైకు దగ్గర నించున్నారు.)

కార్య: క్షమించాలి. వారొచ్చేశారు. నాటకంలో రెండు రంగాలు కాగానే పది నిమిషాల పాటు విరామం వస్తుంది. అప్పుడు మిమిక్రీ చేద్దురుగాని! ప్రస్తుతానికి క్షమించండి. (ఈపాటికే గేయ రచయిత మళ్ళీ వచ్చి, కార్యదర్శి పక్కన నించుని, ఏదో అనబోయాడు.) అబ్బే... అధ్యక్షోపన్యాసం కాబోతోంది. ఇప్పుడు లాభం లేదండి -ఇందాక ప్రేక్షకులే చెప్పారుగా... (గేయ రచయిత విద్దూ వెళ్ళాడు.) శ్రీ రామనాధ రావుగారు గొప్ప కళాభిమాని. ఏ విషయం మీదనైనా అప్పటికప్పుడు అనర్గళంగా ఉపన్యసించగల దిట్ట. అకస్మాత్తుగా వారిని ఆహ్వానించినందుకు మన్నించవలసిందిగా వారిని కోరుతున్నాను. (రామనాధరావు ప్రేక్షకులకు నమస్కరించాడు) దయచేయండి.

రామ: (మైకు ముందు నిలబడి నిదానంగా, లాగి లాగి మాట్లాడుతూ) ప్రేక్షక మహాశయులకు, తిలోత్తమా నాట్యసంఘం సభ్యులకూ, కార్యదర్శి గారికి, సోదరసోదరీ మణులకు—

కార్య: (సైడ్ ఎంట్రీలోకి చూస్తూ) దండ! దండ తెమ్మనండి... ఒక్క నిమిషం సార్! దండొస్తుంది.




రాము: అలాగే, వెయిట్ చేస్తాను! (ఇద్దరూ అటూ ఇటూ చూస్తున్నారు. ఉప కార్యదర్శి రాలేదు. కార్యదర్శి పైదు ఎంట్రీలోకి చూస్తూ సైగలు చేస్తున్నాడు. లాభం లేదని తనే వెళ్ళి, దండ తెచ్చి రామనాథరావు మెడలో వేశాడు. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు) ప్రేక్షక మహాశయులకు, సోదర సోదరీమణులకు, కళాభిరతులకు, నాకు ఎదురుగా కూర్చున్న మిత్రులు సర్వేశ్వరరావు గారికి, శాస్త్రి గారికి, శ్రీమతి శాస్త్రిగారికి, కృష్ణమూర్తి గారికి (ముందు వరసలోకి చూస్తూ) ఇంకా...

ఒకరు: వెంకటేశ్వరరావుగారు, వెంకటేశ్వరరావుగారు-

రాము: వెంకటేశ్వరరావుగారికి... మరింకా...

కార్య: సత్యనారాయణగారి పేరు మరిచిపోయారు!

రాము: మరిచిపోయా. సత్యనారాయణగారికీ, వారి శ్రీమతిగారు... ఓహో, వచ్చినట్టు లేరు, వారికీ, మరింకా అనేక మంది పెద్దలకూ, వేదిక మీద ఆసీనులైన ప్రముఖులకూ, సోదర సోదరీమణులకూ నా అభినందనలు. అయినా కూడానున్నూ అనుకోకుండా నాకీ సదవకాశం కల్పించిన శ్రీ రంభా నాట్యమండలి (కార్యదర్శి 'తిలోత్తమ' అని అందించాడు) క్షమించాలి. శ్రీ తిలోత్తమా నట నటీనట... నాట్యమండలి వారికిన్నీ ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈనాడు - శుభదినం. భారతదేశం స్వాతంత్ర్య సముపార్జన చేసి, నలభై సంవత్సరాలకు పైగా (కార్యదర్శివేపు తిరిగి) అంతేగా! (తల ఊపాడు కార్యదర్శి) అయింది. అయినా కూడానున్నూ ఈ సమాజం, ఈ సంఘం ఇంకా కష్టాలలోనే వుంటూ దేశ ప్రగతికిన్నీ, సంఘీభావానికిన్నీ దూరమైపోతూనే వున్నాయి. అయినా కూడానున్నూ ఇటువంటి సంస్థలు వెలిసి, నాటకరంగానికిన్నీ... నాటక... ఆ... (తడువుకుని) కిన్నీ ఎంతో సేవ చేస్తున్నాయి. ఈ దేశంలో గాంధీజీ, బుద్ధుడు, కృష్ణరాయలవారు, అక్బర్ వంటి



వారున్నూ జన్మించి యున్నారు. వారంతా కూడానున్నూ సమాజానికి, సంఘానికీ ఎంతో సేవ చేసి యున్నారని నేను మనవిచేస్తూ యున్నాను. ఈనాడు మన దేశంలో పీడిస్తూ వున్న సమస్య అధిక జనాభా సమస్యనిన్నీ, దాన్ని నిరోధించవలసిందిగా, అరికట్టవలసిందిగానున్నూ కోరుతూయున్నాను. అయినా కూడానున్నూ జనాభా పెరిగిపోతున్నా కూడానున్నూ నాటక కళ మాత్రం కావలసినంతగా పెరగడం లేదు. ఎందరో కళాకారులు, చరిత్ర కారులు, సంగీతకారులూ మనకున్నారు. ఐనా కూడానున్నూ నాటక కళ ఇతర రాష్ట్రాలలోనున్నూ, ఇతర దేశాలలోనున్నూ ఉన్నంత ఉధృతంగా లేదనిన్నీ నేను మనవిచేస్తూ యున్నాను. ఐనా కూడానున్నూ ఈ మేనకా విశ్వామిత్ర నాట్య మండలి (కార్యదర్శి 'తిలోత్తమ' అని అందించాడు) ఆ... శ్రీమతి తిలోత్తమా నాట్యమండలి వంటి కళాకారులు ఈ నాటక దీపం ఆరిపోకుండానున్నూ ఈ విధంగా కిరసనాయిలు పోసి వెలిగిస్తున్నారనిన్నీ మనవి చేస్తూ యున్నాను. ఇప్పటికే కాలాతీతం ఎక్కువైంది. మీరంతానున్నూ నాటక ప్రదర్శన కోసం ఎదరు చూస్తున్నట్టున్నారు.

ప్రేక్షకులు: అవును అవును!

రాము: అందువల్ల నేను ఆవ్వేసేపు ఉపన్యాసం కొనసాగించనని మనవి చేస్తూ యున్నాను... మీకు తెలుసునో లేదో, నేను కూడానున్నూ నటుడినే. నా చిన్న తనంలో అనేక వేషాలు నటించాను. ముఖ్యంగా ఆడవేషాలు - అనగా స్త్రీ పాత్రలు ధరించాను. ఇప్పుడయితే ఈ దేశ సేవలోనూ, కళాసేవలోనూ పడి, ఇలా అయిపోయానుగాని, ఆ రోజుల్లో అతి సుందర రూపంతో వుండేవాణ్ణని మనవి చేస్తూయున్నాను. అయితే, ఇప్పటికీ నాకు నాటక కళ మీద గాని, నాటక రంగం మీద గాని, (తడుముకుని) మరో రంగం మీద కాని అభిమానం తగ్గలేదని మనవి చేస్తూయున్నాను. ఈ నాటక రంగం మీద ఎందరో మేధావులు, కళావంతులు కృషి చేసి యున్నారు. వారి అకుంఠిత దీక్ష వల్లనే నాటక రంగం నిల్చియుందని (ఆవేశంగా) నేను ఘంటాపథంగా చెప్పగలనని మనవి చేస్తూ యున్నాను. (ప్రేక్షకులు 'రిదిమ్'లో చప్పట్లు) సోదరసోదరీమణులారా! మరొక్క విషయం మనవి చేసి నాటక ప్రదర్శన ఆరంభిస్తాను. (ముందు వరసలో కలకలం. అంతా ఎవరో వస్తున్నారని గేటువేపు చూడసాగారు. బాడ్జీలు పెట్టుకున్న సంఘ సభ్యులు హడావుడిగా అసలు అధ్యక్షులైన కామేశ్వరప్రసాద్ గార్ని తీసుకొస్తున్నారు. మాట్లాడుతున్న రామనాథరావు, కార్యదర్శి అటే చూడసాగారు.)

కార్య: క్షమించాలి. సభకు రారేమో అనుకున్న ఈనాటి సభాధ్యక్షులు కూరగాయల కామేశ్వరప్రసాద్‌గారు మన మీద ఎంతో అభిమానం వుంచి ఇప్పుడే విచ్చేశారు. వారిని వేదికపైకి రావలసిందిగా కోరుతున్నాను. (ప్రేక్షకులు చప్పట్లు. రామనాథరావు మెడలో వున్న దండని చేతిమీద వేసుకుని ఇంకో పక్క నుంచి దిగిపోయాడు. ఇద్దరు సభ్యులు అటూ ఇటూ రాగా, కామేశ్వర ప్రసాద్ రంగస్థలం ఎక్కారు. ఆయన మైకు దగ్గర నించున్నాడు.)

కార్య: (అటూ ఇటూ చూస్తూ) దండ! దండ!... దండయ్యా దండ!

ఉప: (పరుగెత్తి వచ్చి) దండ, ఇందాక మీరే వారికి వేసేశారు గదండీ!


కామే: పర్వాలేదు. దండ నేను తెచ్చుకున్నాను లెండి. (పక్క జేబులోంచి సన్నని చందనం మాలలాంటిది తీసి, కార్యదర్శికి ఇచ్చాడు. ఇచ్చి, మెడ ముందుకు చాచగా, కార్యదర్శి దండ వేశాడు. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.) చాలాసభల్లో చూస్తున్నాను. కావలసినన్ని దండలు తీసుకురారు. ఉపన్యాసకుడికి దండ చాలా ముఖ్యమైనది. దండ వెయ్యకపోతే అతను బాధపడతాడు. తద్వారా ఆ బాధలో మునిగి ఉపన్యాసం ఇవ్వలేక పోతాడు. మెడలో దండ లేకపోతే, నా వరకూ నేను ఒక్క ముక్క పలకలేను. అందుకని, నా దండని నేనే తెచ్చుకుంటాను. తప్పా?

ప్రేక్షకులు: తప్పు లేదు - తప్పు లేదు!

కామే: చాలామంది దండ వెయ్యగానే తీసేస్తారు. అది చాలా తప్పు. దండ మెడలోనే వుండాలి. పరమేశ్వరుడిని అనునిత్యం మెడలో వుండి రక్షించే సర్పంలాగ, ఈ దండ ఉపన్యాసకుడిని రక్షిస్తుంది...... ఆ, రావడం ఆలస్యమైపోయింది. క్షమిస్తారని ఆశిస్తాను. నాకున్న పని ఒత్తిడిలో నేనీ సభ సంగతే మరిచిపోయాను. రేపు కాబోలు అనుకున్నాను. తీరా ఇవాళే అన్నారు. నాటక ప్రదర్శనంగదా, రాత్రి పది గంటలకేమో అనుకున్నాను. దానికి తోడు ఇవాళ ఇంటికి చాలామంది రావడం జరిగింది. సభలకి అధ్యక్షత వహించమని కొందరు, ప్రారంభాలు చెయ్యమని కొందరూ, ముఖ్య అతిథిగా రావాలని కొందరూ, ఉపన్యాసాలు ఇవ్వవలసిందిగా కొందరూ - ఇలా చాలా మంది వచ్చారు. ఇప్పుడు కూడా కొందర్ని ఇంటి దగ్గర అలాగే కూచోబెట్టి వచ్చాను. ఇహ దానాలకనీ, ధర్మాలకనీ వచ్చేవాళ్ళు సరేసరి! ఎవరొచ్చినా, ఎప్పుడొచ్చినా వట్టి చేతుల్తో పంపనని మీకు తెలుసుగదా. ఐతే, కుడి చేత్తో ఇచ్చే దానాన్ని ఎడమ చేతికి కూడా తెలియనివ్వకూడదన్నారు పెద్దలు. అంచేత ఇలాంటివన్నీ నేను ప్రకటించుకోను. ఐనా, ప్రజానీకానికంతా తెలుసు నా దాతృత్వం గురించి, నా నేతృత్వం గురించీ. (కార్యదర్శి వేపు చూసి) అన్నట్టు ఫొటోలు తీసేవాళ్ళులేరా?

కార్య: వచ్చారు సార్. సభ ఆలస్యమైపోయిందని వెళ్ళిపోయి వుంటారు.

కామే: వాళ్ళేం ఫొటోగ్రాఫర్లండీ. ఫొటోగ్రాఫరంటే టంచన్‌గా వుండాలి. అందుకే ఎప్పుడూ నా ఫొటోగ్రాఫర్ని నా వెంట తెచ్చుకుంటాను. (క్రిందికి చూస్తూ) సత్యం! ఇందాక, వీరు నాకు దండ వేస్తున్నప్పుడు తీశావా ఫొటో?... ఆ... మరి తియ్యి - ఇప్పుడు తియ్యి. (దండ తీసి కార్యదర్శికి ఇచ్చాడు. ఆయన వేస్తూ వుండగా కెమెరా క్లిక్‌మని ఫ్లాష్ కొట్టింది. కార్యదర్శిని దగ్గరకు లాక్కుని నవ్వుతూ ఇంకో ఫోజిచ్చాడు. ఫ్లాష్ వెలిగింది.) సత్యం! నువ్వు అక్కడే వుండు. నేను ఎమోషనల్‌గా మాట్లాడుతున్నప్పుడు, టకటకా నాలుగైదు తియ్యి... ఆ... (కార్యదర్శితో) నాతో చెప్తే వీడియో కెమెరా తెప్పించేవాణ్ణే - ఆ!... చాలా సంతోషం. ఈనాడు ఆలస్యమైనా సభకు రాగలిగాను. మీరంతా అదృష్టవంతులు. ఈనాడు సినిమా, టీ.వి.ల వల్ల నాటకం వెనకబడిపోతోందని మీకందరికీ తెలుసు.




ఆంధ్ర నాటక రంగం గొప్ప చరిత్ర గల రంగం. ఐతే, ఇవాళ రావలసినన్ని నాటకాలు రావడం లేదు. రావాలి! ఎన్నో సంఘాలు రావాలి! సినిమా హాళ్ళలో రోజుకు నాలుగైదు సినిమా షోలు ఆడుతున్నట్టుగా, అనునిత్యం నాటక ప్రదర్శనలు జరగాలి. మహాకవి కాళిదాసు ఎన్నో నాటకాలు రాశాడు. ఆయన ఏమి ఆశించి రాశాడు? ఆంగ్ల పండితుడు షేక్స్ పియర్ ఎన్నో నాటకాలు రాశాడు. ఏమి ఆశించి రాశాడు? అది ముఖ్యం కాదు. అటువంటి నాటకాలు మన ఆంధ్రులు కూడా రాయాలి. ప్రపంచ ప్రఖ్యాతిని తెచ్చే నాటకాలు రాయాలి! (ఆవేశంతో) ఆంధ్ర నాటక రంగ బావుటాను ప్రపంచపు నలుమూలలా ఎగరవెయ్యాలి. (కెమెరా 'ఫ్లాష్'లు టపటపమని వెలుగుతున్నాయి.) తెలుగు నాటకపు శక్తిని దశదిశలా మారుమోగించాలి. తెలుగు నాటకం కూడా, ప్రపంచంలోని ఏ నాటకానికీ తీసిపోదని ఢంకా బజాయించాలి! (ఆవేశం తగ్గించుకుని) దానికి మీ వంటి కళాభిమానులంతా ముందుకు రావాలి. మీరంతా ప్రోత్సహించాలి. (ఉప కార్యదర్శి వచ్చి, కార్యదర్శి చెవిలో ఏదో చెప్పాడు.)

కార్య: అలాగే - మొదలెడదాం. మొదలెడదాం. ఐపోయింది.

కామే: ఏమిటి - టైము అయిపోయిందనా - నాకు మీరిచ్చిన టైము అరగంట. ఇంకా ఐదు నిమిషాలు కూడా మాట్లాడలేదు. ఇప్పుడిప్పుడే నా మెడలోని దండ నన్ను వేడెక్కిస్తోంది.

ఒకాయన లేచి: ఇలా ఉపన్యాసాలతోనూ, అనవసర ప్రసంగాలతోనూ కాలయాపన చేస్తే నాటక రంగం బాగుపడదండీ. చాలు - ముందు నాటకం ఆరంభించండి!

కార్య: ఆరంభమైనట్టేనండీ. ఆరంభానికి ముందు చిన్న తతంగం మన సంప్రదాయంగదా—

ఇంకొకాయన: (లేచి) ఎక్స్క్యూజ్ మీ! వి హావ్ బీన్ హియర్ ఫర్ ద లాస్ట్ టూ అవర్స్. వి కేమ్ టు విట్నెస్ ది ప్లే, నాట్ యువర్ సిల్లీ స్పీచెస్. ప్లీజ్ స్టాప్ దెమ్ అండ్ స్టార్ట్ ద ప్లే!

కామే: మీరు తెలుగువారేనా! ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు! మన వాళ్ళకిదో గొప్ప - ఇంగ్లీషులో మాట్లాడ్డం. తెలుగులోనే చెప్పొచ్చుగా మీరామాట. దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారే!

("నాటకం ఆరంభించండి - నాటకం ఆరంభించండి" అని ప్రేక్షకులు అల్లరి చేశారు.)

కార్య: సార్! టైమ్ అయిపోతోంది. నాటకం ప్రారంభిస్తాం.

కామే: (చిరాకుగా మొహం పెట్టి) ఆరంభించండయ్యా, నే వద్దన్నానా - కాని నాకు టైము లేదు. ఒక్క రెండు నిమిషాలు మాత్రం చూసి వెళ్ళిపోతాను.

కార్య: క్షమించాలి. నాటకం ఆరంభించే ముందు ఈ కొత్త నాటకం రాసిన రచయిత శాస్త్రిశ్రీ గారిని సత్కరించవలసిందిగా అధ్యక్షుల వారిని కోరుతున్నాను. శ్రీ శాస్త్రిశ్రీగారిని రంగస్థలంపైకి రావలసిందిగా కోరుతున్నాను. (శాస్త్రిశ్రీ ముందు వరసలోంచి లేచి, వేదికపైకి వచ్చాడు. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.) శాస్త్రిశ్రీగారు లోగడ కొన్ని నాటకాలు రాశారు. ఇది కొత్తగా రాసిన నాటకం. అందుకని వీరిని నూట పదహార్లతో సత్కరించవలసిందిగా అధ్యక్షులవారిని కోరుతున్నాను. (సైడ్ ఎంట్రీలోకి చూసి) కండువా! కండువా! (ఉప కార్యదర్శి చిన్న కండువా తెచ్చి అధ్యక్షులకు అందించాడు. దాన్ని శాలువాలాగా విప్పి, అధ్యక్షులు రచయితకు కప్పాడు.)

కామే: ఫోటోగ్రాఫర్ ఎక్కడయ్యా - సత్యం! తియ్యవయ్యా ఇలాంటి రచయితలకి! (ఫ్లాష్ వెలిగింది.)

కార్య: అధ్యక్షులు రచయితగారిని నూట పదహార్లతో సత్కరిస్తారు. (అని కామేశ్వరప్రసాద్ వంక చూశాడు. ఆయన కార్యదర్శినీ, ఉపకార్యదర్శినీ చూస్తున్నాడు.)

కార్య: అధ్యక్షులవారు రచయిత శ్రీ శాస్త్రిశ్రీగారిని నూట పదహార్లతో ఘనంగా సత్కరిస్తారు...

కామే: ఏదీ, ఇవ్వండి.

కార్య: మీరే ఇస్తానని, మీ అంతట మీరే అన్నారండి, ఆ రోజు.

కామే: ఓహో! నేనే వాగ్దానం చేశానా - అవును గుర్తొచ్చింది. సరే, ఇప్పుడు పైకం తీసుకురాలేదు. పైగా వున్నడబ్బంతా ఇవాళ దాన ధర్మాలకే సరిపోయింది. శాస్త్రిశ్రీ గారూ! రేపు ఉదయమే మా యింటికి దయచేసి, ఆ నూటపదహార్లు పుచ్చుకోండి. సత్యం! ఆ టైముకి రావాలయ్యా నువ్వు! (ఫ్లాష్ వెలిగింది.) లేదంటే ఇప్పుడే మనం

# తల నిమిరే చేతులు

ఎండిపోయిన ఆకులపై కర్కశమైన పాదాలు నడచిపోతున్నపుడు,
చెట్టు కొమ్మపై నుంచి ఒంటరి పక్షి
ఆకాశంలోకి ఓ జీవితాన్ని వెదుక్కుంటూ ఎగిరిపోతున్నపుడు,
నగ్నదేహంలో దుమ్మును పూసుకున్న చీమిడి ముక్కు కుర్రాడు
చికిలించిన కళ్ళతో నన్ను ప్రశ్నిస్తున్నపుడు,
చిక్కని అర్ధరాత్రి
ఒంటరి కాగడా జ్వాలతో చీకటిని జయిస్తూ విజయిస్తున్నపుడు
అమ్మా ... నువ్వు జ్ఞాపకమొస్తావు —
దీపపు బుడ్డి గుడ్డి వెలుగుల్లో పలకపై అక్షరాలు దిద్దుతున్నప్పుడు
నా తల నిమిరిన నీ చేతుల స్పర్శ
వర్షపు చినుకులను పొంది పులకించిపోయే సముద్రంలా నాలో
నిక్షిప్తమై ఉంది.
నాకు నేను కన్నీటి వేడి తడిలో ఉక్కిరి బిక్కిరైపోతూ
తలెత్తి
ఆలోచనలను ధరించడం నేర్చుకుని,
ఆయుధాలను ధరించడం నేర్చుకుని,
అచంచల ధీరత్వంతో జీవితాన్ని ధరించడం నేర్చుకుని
ఈ దేశపు నదులలో, కొండల్లో, లోయల్లో
నీలి నీలి గగనచ్ఛాయల్లో తుంపర తుంపరగా
వ్యాపించి ఆవరించడం నేర్చుకుని,
బ్రతుకును గర్జించే పాదాలతో జయిస్తూ వస్తూనే ఉన్నాను—



ఒంటరిగా నిశ్శబ్దాన్ని గాలిస్తూ
నాలోకి నేను చూసుకుంటూ నడచిపోతున్నపుడల్లా
ఒకటే ప్రశ్న గుండెల్లో మొలకెత్తుతోంది.
నా కోసం ఫలించి మెతుకులను అందిస్తున్న ఈ నేలకు,
నా కోసం జీవదానం చేస్తున్న ఈ గాలికి,
నా కోసం జీవిత పాఠాలను కోటి గొంతులతో బోధిస్తున్న ఈ
అడవులకు,
నా కోసం అనుచరవర్గంగా మారి బ్రతుకును అర్థవంతం
చేస్తున్న ఈ జనానికి
ఏమిచ్చి నా ఋణం తీర్చుకోగలను
ఒక మహత్తరమైన సంఘటనగా సంభవించిన ఈ జన్మకు
ఏ రూపమిచ్చి నీలోకి పునరున్మీలనం చెందగలను—
నదులు తమను తాము భూమిలో కోల్పోయి జీవిస్తున్నట్లు,
సూర్యుడు తనను తాను దహించుకుని జీవింపజేస్తున్నట్లు,
పరమాణువు తనను తాను ఛేదించుకుని శక్తిగా విముక్త
మౌతున్నట్లు
నన్ను నేను నీ కోసం కోల్పోయి
ఓ జ్వలిత స్మృతిగా
హృదయంలోకి అదృశ్యమైపోవాలని ఆరాటపడుతున్నాను
మొలకెత్తి విస్తరించడం కోసం ప్రళయిస్తున్నాను —

—రామా చంద్రమౌళి

*ఫోటో కోసం అని ఒక ఖాళీ కవరు కవిగారికి అందిస్తే?*

*కార్య: ఎందుకు లెండి పొద్దున్నే వస్తారు.*

*కామే: ఒకవేళ నేను ఇంటి దగ్గర లేకపోతే, సాయంకాలం రండి.*

*కార్య: రచయిత శాస్త్రి గారు రెండు మాటలు మాట్లాడతారు.*

*కామే: ఉండండి. నా ఉపన్యాసం పూర్తి చెయ్యనేలేదు... సోదర సోదరీ మణులారా! ఇంకా ఎన్నో విషయాలు మాట్లాడాలని వుంది గాని, టైము లేదు... మరి, నాకీ సదవకాశం కలిగించిన ఈ నాటక సంఘం కార్యదర్శిగారికి, కార్యకర్తలకూ నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను. (రచ యిత నేపు తిరిగి) మీరు మాట్లాడండి.*

*శాస్త్రి: (మైకు ముందు అలా కొన్ని క్షణాలు మౌనంగా నించుని) నాకు మాట్లాడ్డం రాదు - క్షమించాలి (నెమ్మదిగా అన్నాడు)! (ప్రేక్షకులు 'థాంక్యూ' అని చప్పట్లు కొట్టారు)*

*కామే: మాట్లాడ్డం అందరికీ చేతగాదు కవిగారూ! అదొక గొప్ప కళ! ఎంతో కృషి కావాలి దానికి! కవిగారు ఊరికే రాయడం వరకే - మాట్లాడ్డం రాదన్న మాట (నవ్వాడు)*

*కార్య: వెంటనే నాటకం ఆరంభం కాబోతోంది.*

*(అందరూ స్టేజి ఖాళీ చేశారు. గణగణమని బెల్లు వినిపించింది.) (నాటకంలోని ముఖ్య పాత్రధారి - వేషంలో, మాటు ధరించి మైకు దగ్గరకు వచ్చాడు)*

*అతను: ప్రేక్షక మహాశయులు మన్నించాలి. ఇది ఉపన్యాసం కాదు. క్షమార్పణ. ఈనాటి నాటకంలో నేను ముఖ్య పాత్ర ధరిస్తున్నాను. దాదాపు మూడు నెలల పాటు రిహార్సల్సు జరిపి, ఈనాడీ నాటకాన్ని మీ ముందు ప్రదర్శించాలని, ఆ క్షణం కోసం ఎంతో ఉత్సాహంగా నిరీక్షించాం. కాని, పరిస్థితి ఇంకోలా తయారైంది. ఈ రోజు ఈ నాటకం ఆరున్నరకు ఆరంభం కావలసి వుంది. ఐదు నిమిషాల పాటు చిన్న ఆరంభ తతంగం వుంటుందని కార్యదర్శిగారు చెబితే, ఐదు నిమిషాలే కదా సరే అనుకున్నాం. ఆరూ నలభై అయిదుకి నాటకం ఆరంభించినా కూడా, 8-45, 9 గంటలకల్లా నాటకం అయిపోతుందనీ, 10 గంటల బండిలో నేను వెళ్ళవచ్చుననీ, ఆ గట్టి నమ్మకంతో - కార్యదర్శిగారి అనుమతితోనే నేను ప్రయాణం పెట్టుకున్నాను. రేపట్నుంచి హైదరాబాద్‌లో జరిగే నాటకోత్సవాలలో, మేమొక నాటకం ప్రదర్శించ బోతున్నాం. రేపు సాయంకాలం ఆరు గంటలకే మా నాటకం ప్రదర్శించబోతున్నాం. మా తక్కిన బృందం అంతా నిన్ననే వెళ్ళిపోయారు. మీరంతా నన్ను క్షమించాలి. నాటక ప్రదర్శన పూర్తికావలసి వున్న ఈ టైముకి, ఇంకా ఇక్కడ నాటకం ఆరంభించలేదు! ఇంకో అర గంటలోనైనా నేను స్టేషన్‌లో వుండకపోతే, రైలుకు అందను. అసలు, నాటక ప్రదర్శనల ముందు మీటింగులు, సభలూ ఎందుకు పెడతారో అర్థం కాదు. నాటక ప్రదర్శన నాటక ప్రదర్శనగానే వుండాలి. సభ ప్రముఖంగా వుండి, సభానంతరం వినోద కార్యక్రమంలో నాటికో, ప్రహసనమో వెయ్యడం వేరు - ఇది వేరు. ఈ ఆలస్యానికి బాధ్యులం మేం కాదు. మేము మూడు గంటలకే హాజరై, మేకప్‌లు ఆరంభించాము. ఈ ఆలస్యం ఎందుకయిందో, ఎక్కడయిందో సహృదయులు మీరే ప్రత్యక్షంగా చూశారు. అయితే, ఇప్పుడు నాటకం ఆరంభిస్తే రేపటికి నేను అక్కడికి చేరుకోలేను గనక, ఈ అంతరాయానికి చింతిస్తూ క్షమించగోరుతున్నాను. ఇలా జరగడానికి కారకులం మేము కాదనీ, కార్యదర్శి, అధ్యక్షులూ మొదలైనవారనీ మరోసారి మనవి చేస్తూ, ప్రదర్శన ఖర్చులన్నీ భరించి ఇంకో రోజు ఈ నాటకాన్ని సక్రమంగా, సకాలానికి ప్రదర్శిస్తామనీ హామీ ఇస్తూ, మిమ్మల్ని ఇబ్బంది పెట్టినందుకు క్షమించమని కోరుతున్నాను. (వెళ్ళిపోయాడు. అతను మాట్లాడుతున్నప్పుడే రంగస్థలం మీద కొచ్చి అక్కడా అక్కడా నిలబడిన కార్యదర్శి, ఉప కార్యదర్శి, మరికొందరు కార్యకర్తలూ -అంతా శిలల్లాగా నిర్ఘాంత పోయారు. (ప్రేక్షకుల చప్పట్లు మిన్ను ముట్టాయి.)*

*(తెర పడవలసిన అవసరం లేదు. నాటిక అయిపోయింది.)*